ఎక్కడికక్కడ నిర్బంధం

జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల అరెస్ట్

నల్లగొండ/ నీలగిరి, సెప్టెంబర్ 13: హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై దాడిని నిరసిస్తూ బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్‌కు వెళ్లకుండా ఉండేందుకు ముందస్తుగా శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. నల్లగొండ పట్టణంతో పాటు తిప్పర్తి, కనగల్, నల్లగొండ మండలాలకు చెందిన బీఆర్ఎస్ నేతల్లో కొంత మందిని హౌజ్ అరెస్ట్ చేయగా మరికొంతమందిని స్టేషన్‌కి తీసుకెళ్లారు. నల్లగొండలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు మాలె శరణ్యారెడ్డితో పాటు కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్, జమాల్ ఖాద్రి, మారగోని గణేశ్‌తో పాటు పలువురు పార్టీ నేతలను అరెస్ట్ చేయగా తిప్పర్తిలో కందుల లక్ష్మయ్యతో మాజీ సర్పంచులు బత్తిని పురుషోత్తం, మైనం నాగయ్య, పలువురిని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు.

● చందంపేట: మండలానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులను ఎస్ఐ సతీశ్ ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో సర్పంచుల రాష్ట్ర ఫోరం మాజీ అధ్యక్షుడు జర్పుల లోక్యనాయక్ మాజీ ఎంపీటీసీ బాలవర్ధిరాజు, గోసుల శివ, శ్రీశైలం తదితరులున్నారు.

● మిర్యాలగూడ : మిర్యాలగూడలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఇలియాస్, వెంకన్నయాదవ్, మహేశ్‌ను అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. కాగా బీఆర్ఎస్‌వీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ.షోయబ్ మాట్లాడుతూ కౌశిక్ రెడ్డి ఇంటిదాడికి పాల్పడిన వారందరిపై క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. వేములపల్లి మండలంలో చిర్ర మల్లయ్యయాదవ్, దైద జాన్సన్, పుట్టల సందీప్‌ను అదుపులోకి తీసుకున్నారు.

● దామరచర్ల: మండలంలోని దామరచర్ల, వాడపల్లి, కేజేఆర్‌కాలనీ, దిలావర్‌పూర్, వీర్ల పాలెం, వీరప్పగూడెం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్యనాయకులను పోలీసులు అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

● మాడ్గులపల్లి : మండలంలో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకుల్లో వెన్న శ్రవణ్‌రెడ్డి, పోకల రాజు, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌చారి, వెంకన్న, సైదులు, కొండలు ఉన్నారు. అనంతరం సొంత పూచీకత్తు విడుదల చేశారు.

● కట్టంగూర్: మండలంలోని పలు గ్రామాల్లోని నాయకులు, మాజీ ప్రజాప్రతినిధుల అర్ధరాత్రి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అరెస్టు అయిన వారిలో పీఏసీఎస్‌మాజీ చైర్మన్ నూక సైదులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహ, మాజీ సర్పంచ్ పిన్నపురెడ్డి నర్సిరెడ్డి, పెద్ది బాలనర్సయ్య, బెల్లి సుధాకర్, అంతటి శ్రీను, తదితరులు

నల్లగొండ : బీఆర్ఎస్ మహిళా విభాగం నేత మాలె శరణ్యారెడ్డిని హౌజ్ అరెస్ట్ చేసిన పోలీసులు

కట్టంగూర్ పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

● నార్కట్‌పల్లి : మండలంలో బీఆర్ఎస్ నాయకులను ఎస్ఐ క్రాంతికుమార్ ఆధ్వర్యంలో గురువారం అర్ధరాత్రి అరెస్టు చేశారు. శుక్రవారం ఉదయాన్నే విడిచిపెట్టారు.

● శాలిగౌరారం : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అతగోని వెంకన్నగౌడ్‌ను బీఆర్ఎస్ ఆకారం గ్రామ శాఖ అధ్యక్షుడు బైరు నాగరాజుగౌడ్, కారింగుల పాండు, అయితగోని సత్తయ్య, గద్ద పాటి లెనిన్, బొడ్డు విజయ్‌కుమార్, దార అశోక్, తోటకూరి శ్రీశైలం శాలిగౌరారం పోలీసులు గురువారం రాత్రి అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

● నిడమనూరు : బీఆర్ఎస్ మండల నాయకులు బొల్లం రవియాదవ్, అన్నెబోయిన కొండల్, నల్లబోతు వెంకటేశ్వర్లు, నాగరాజులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. రాత్రంతా పోలీసుల అదుపులో ఉన్న నాయకులను శుక్రవారం ఉదయం సొంత పూచీకత్తుపై వదిలేశారు.

● హాలియా : బీఆర్ఎస్ మండల నాయకులకు గురువారం అర్ధరాత్రి పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి ఆయా మండలాల్లోని పోలిస్టేషన్

● త్రిపురారం : నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు జంగిలి శ్రీనివాస్, రైతుబంధు సమితి గ్రామ అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, మైనార్టీ అధ్యక్షుడు సయ్యద్, మండల నాయకులు బైరం కృష్ణ, కొల్లి లక్ష్మణ్‌ను పోలీస్ అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వదిలి వేశారు.

త్రిపురారం బీఆర్ఎస్ నాయకులను అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన పోలీసులు

హాలియాలో అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు

త్రిపురారం బీఆర్ఎస్ నాయకులను స్టేషన్‌కు తరలించిన పోలీసులు.

తిరుమలగిరి(సాగర్) : పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

వేములపల్లిలో అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ : టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ వన్‌టౌన్‌లో అరెస్ట్ అయిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్లు

చందంపేట : పోలీసుల అదుపులో బీఆర్ఎస్ నాయకులు

మిర్యాలగూడ : పట్టణ పోలీస్ స్టేషన్‌లో బీఆర్ఎస్‌వీ నాయకులు

దామరచర్లలో అరెస్ట్ చేసిన బీఆర్ఎస్ నేతలు

నకిరేకల్ : అరెస్ట్ అయిన మాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు

శాలిగౌరారం: బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేస్తున్న పోలీసులు

బుద్ధవనం సందర్శన దివ్యానుభూతి

● హార్ట్ ఫుల్ నెస్ మార్గదర్శి కమలేశ్ దేశాయ్‌భాయ్‌పటేల్

నందికొండ, సెప్టెంబర్ 13 : నాగార్జునసాగర్‌లో నిర్మించిన బుద్ధవనం సందర్శకులకు దివ్యానుభూతిని కలిగిస్తుందని హార్ట్ పు ల్ నెస్ మార్గదర్శి దాజి (కమలేశ్ దేశాయ్ పటేల్) అన్నారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి ఆహ్వానం మేర కు దాజి శుక్రవారం బుద్ధవనం శుక్రవారం సందర్శించారు. బుద్ధవనంలోని మహాస్థూ పం, ధ్యానమందిరం, బుద్ధుడి పరమ పవిత్రమైన దాతు పేటిక, బుద్ధచరితవనం, జాతకవనం, 27 అడుగుల అవకాన బుద్ధ ప్రతిమలను సందర్శించారు. బుద్ధవనం విశేషాలను బుద్ధవనం నిపుణులు ఈమని శివనాగిరెడ్డి వివరించారు. ఆచార్య నాగార్జుడి తాత్విక చింతను వ్యాపింప చేయడానికి తీసుకుంటు న్న చర్యలను పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి వివరించారు. వీరితో జెన్‌కో సీఎండీ రోనాల్డ్‌రోస్, ఆరోగ్యశ్రీ సీఈఓ డాక్టర్ విశాలాక్షి, ప్రకాశ్, బయో జెన్‌కేర్ డైరెక్టర్ పార్థసారథి, బుద్ధవనం ఓఎస్‌డీ సుధాన్ రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్‌రాజు, బుద్ధవనం సహాయకశిల్ప శ్యామ్‌సుందర్ ఉన్నారు.

నందికొండ : దాజికు బుద్ధవనం విశేషాలను వివరిస్తున్న బుద్ధవనం నిపుణులు ఈమని శివనాగిరెడ్డి

విశ్వమంతా చైతన్యంతో నిండి ఉంది

మిర్యాలగూడటౌన్ : ఈవిశ్వమంతా చైతన్యంతో నిండి ఉందని ప్రతివ్యక్తికి, ప్రతి వస్తువుకి తనదైన చైతన్యం ఉటుందని వారివారి చైతన్య స్థాయిలను బట్టి బోధపడతాయని శ్రీరామచంద్రమిషన్ అధ్యక్షుడు, హార్ట్‌ఫుల్ నెస్ గ్లోబల్ గైడ్ శ్రీకమలేశ్ దేశాయ్‌భాయ్‌పటేల్(దాజీ) అన్నారు. శుక్రవారం స్థానిక ఎంవీఆర్ కన్వెన్షన్‌లో జరిగిన సత్సంగ్‌లో ఆయన మాట్లాడారు. ఈసత్సంగ్‌లో పట్టణ, పరిసర ప్రాంతాల నుంచి అధికసంఖ్యలో ఆధ్యాత్మిక అభిలాషులు పాల్గొన్నారు.

క్రీడా పోటీలు ప్రారంభం

కేతేపల్లి, సెప్టెంబర్ 13 : మండల కేంద్రంలోని డిపాల్ స్కూల్‌లో మండల స్థాయి అండర్–14, 17 కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడా పోటీలను మండల విద్యాధికారి ఎం.నాగయ్య శుక్రవారం ప్రారంభించారు. అనంతరం క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను మండలస్థాయిలో ఎంపిక చేసారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి ఎ.రాజేంద్ర ప్రసాద్, జీహెచ్ఎం.లాజరస్,ప్రిన్సిపాల్ శాజు పాల్గొన్నారు.

నిడమనూరు :మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) ఎస్‌జీఎఫ్ అండర్ –14,18 మండల స్థాయి క్రీడా పోటీలను నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలూ నాయక్, మండల నోడల్ అధికారి లావూరి వెంకన్న, హెచ్ఎం గౌతమ్, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, పీఈటీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు : డీసీహెచ్ఓ

నందికొండ, సెప్టెంబర్ 13 : ప్రభుత్వ దవాఖానల్లో, డాక్టర్లు, వసతులకు ఎలాంటి కొరత లేదని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కో ఆర్డినేటర్ ఆఫ్ హస్పిటల్ సర్వీసిస్ (డీసీహెచ్ఓ) మాతృనాయక్ అన్నారు. నందికొండ హిల్‌కాలనీలోని కమలా నెహ్రూ ఏరియా దవాఖానను శుక్రవారం సందర్శించారు. దవాఖానలో ప్రతి వార్డులను సందర్శించి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సకాలంలో రావడంపై ఆరా తీశారు. దవాఖానలో నిర్వహిస్తున్న రక్త పరీక్ష వివరాల రిజిస్టర్‌ను పరిశీలించారు. రోగులకు అం దజేస్తున్న భోజనాన్ని స్వయంగా తిని నాణ్యతను పరిశీలించారు. పరిసరాలను పరిశీలించి తీసుకోవాల్సి పారిశుధ్య చర్యలను సూచితంచారు. అనంతరం దవాఖానలో డాక్టర్లు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. డాక్టర్లు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తమ దృష్టి వస్తే వారిపైన చర్యలను తీసుకుంటామన్నారు. వీరితో దవాఖాన సీఎంఓ భానుప్రసాద్ ఉన్నారు.

రికార్డులను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ మాతృనాయక్

అనర్హులు ఆపరేషన్లు చేస్తే చర్యలు : డీఎంహెచ్ఓ శ్రీనివాస్

పెద్దపూర, సెప్టెంబర్ 13: అనర్హులు రోగులకు ఆపరేషన్లు చేస్తే చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను, ఆసుపత్రి ఆవరణను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పీహెచ్‌సీలో కాన్పుల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. కొంతమంది ఆర్ఎంపీ, పీఎంపీలు, బీహెచ్ఎంఎస్‌లు, బీఎంఎస్‌లు నకిలీ సర్టిఫికెట్లు సంపాదించి నర్సింగ్‌హోంలు, సంతాన సాఫల్య కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నగేశ్, డిప్యూటీ డీఎంహెచ్ఓ కేస రవి, సీహెచ్ఓ శ్రీనివాస్ ఉన్నారు.

పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ

సాగు నీరు అందించే వరకు పోరాటం : సీపీఎం

చండూరు, సెప్టెంబర్ 13 : మునుగోడు, దేవరకొండ నియోజకవర్గాలకు సాగునీరు అందించే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్‌ను అమోదించాలని, పర్యావరణ అటవీశాఖ అనుమతులు ఇవ్వాలని స్థానిక తాసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన రిలే నిరాహార దీక్షలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మోగుదాల వెంకటేశం, మండల సహాయకార్యదర్శి జెర్రిపోతుల ధనంజయగౌడ్, నాయకులు చిట్టిమల్ల లింగయ్య, బల్లెం స్వామి,బుగ్గయ్య, రాములు పాల్గొన్నారు.

అనారోగ్యంతో కౌన్సిలర్ మృతి

నల్లగొండ రూరల్,సెప్టెంబర్ 13: నల్లగొండ పట్టణంలోని 11 వార్డు కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ(బీజేపీ) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె మృతదేహానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, బీజేపీ శ్రేణులు నివాళులర్పించారు.

లక్ష్మమ్మ (ఫైల్)

2 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్‌నీటి విడుదల

నందికొండ, సెప్టెంబర్ 13 : నాగార్జునసాగర్ రిజర్వాయర్‌కు శ్రీశైలం నుంచి ఇన్‌ఫ్లో కొనసాగుతుండడంతో డ్యామ్ 2 క్రస్ట్ గేట్ల ద్వారా 16,180 క్యూసెక్కుల నీటిని దిగువకు ఎన్ఎస్పీ అధికారులు విడుదల చేస్తున్నారు. డ్యాం పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులకు 589.90 (311.7462 టీఎంసీలు) అడుగుల మేర నీరు నిల్వ ఉంది. ఎడమ కాల్వ ద్వారా 3,667 క్యూసెక్కులు, కుడి కాల్వ ద్వారా 10,567 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29151 క్యూసెక్కులు, వరద కాల్వ ద్వారా 600 క్యూసెక్కులు, ఎస్ఎల్ బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతుంది. నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుంచి క్రస్ట్ గేట్లు, జలవిద్యుత్ కేంద్రాలు, కాల్వల ద్వారా 61,965 క్యూసెక్కుల అవుట్‌ఫ్లో కొనసాగుతుండగా, అదే స్థాయిలో ఇన్‌ఫ్లో వచ్చి చేరుతుంది. ఇన్‌ఫ్లో ఆధారంగా క్రస్ట్ గేట్ల ద్వారా నీటి విడుదలను చేపడుతామని అధికారులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, సెప్టెంబరు 13 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నిమిత్తం పట్టణంలో పలు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉదయం 5.30 గంటల నుంచి 8.30 గంటల వరకు రహీం బేగ్‌కాలనీ, ఇస్లాంపుర, అక్కచెల్మ, పోటుగడ్డ ప్రాంతాల్లో సరఫరా ఉండదని పేర్కొన్నారు. సహకరించాలని కోరారు.

పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్‌ను నిషేధించాలి

● ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, సెప్టెంబర్ 13: పట్టణంలో పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. పట్టణంలోని కూరగాయల, వ్యాపార దుకాణాలను సందర్శించి ప్లాస్టిక్ కవర్లను వాడకూడదని సూచించారు. అలాగే బస్టాండ్ ఆవరణలో లైట్స్, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని డిపో మేనేజర్‌ను ఆదేశించారు. మాంసం వ్యాపారులు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేస్తే చర్యలు తీసుకుం టామన్నారు. అనంతరం డాక్టర్స్ కాలనీని సందర్శించి పలు ఆసుపత్రులు, మెడికల్ షాపుల నిర్వాహకులతో మాట్లాడుతూ డాక్టర్స్ కాలనీలో రోడ్లపై వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ట్రాఫిక్ ఇబ్బందులు కలుగుతున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాలేని పరిస్థితి ఉందని కావున అందరూ కలిసి ఒక నిర్ణయానికి వచ్చి ట్రాఫిక్ సమస్య లేకుండా సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

మాడ్గులపల్లి, సెప్టెంబర్ 13: మండలంలోని ఆగామోత్కూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించే పదో తరగతి విద్యార్థులకు యదశంకరా మెమోరియల్ ఫౌండేషన్ ఫౌండర్, చైర్మన్ సంగిశెట్టి బాబు శుక్రవారం స్కూల్ బ్యాగ్స్, కంపాస్, డిక్షనరీ, పెన్నులు, ప్యాడ్‌లు, వాటర్ బాటిళ్లు అందజేశారు. అలాగే 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు వాటర్ బాటిల్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు బొమ్మకంటి రమేశ్, పూర్వ విద్యార్థులు రాయారపు శ్రీనుబాబు, పల్లా హనుమంతు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్టేషనరీ పంపిణీలో పాల్గొన్న ఫౌండేషన్ చైర్మన్ సంగిశెట్టి బాబు, సభ్యుడు, విద్యార్థులు

వీధి వ్యాపారులకు శిక్షణ

మిర్యాలగూడటౌన్, సెప్టెంబర్ 13 : వీధివ్యాపారులు రోడ్లపై చెత్తవేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ తిరునగరుబార్గవ్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో నేషనల్ అసోసియేషన్ ఆఫ్ స్ట్రీట్‌వెండర్స్ ఆఫ్ సొసైటీ, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నెస్లే ఇండియా సహకారంతో శుక్రవారం వీధివ్యాపారులకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. వ్యాపారులు చెత్తను పడివేయకుండా టూల్‌కిట్లను వాడి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈశిక్షణలో సుమారు165 మంది వీధివ్యాపారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మెప్మా నల్లగొండ పీడీ వై.కరుణాకర్, మిర్యాలగూడ టీఎంసీ బక్కయ్య, నెస్లే రాష్ట్ర అధ్యక్షుడు రంగా శాలివాన్, హైదరాబాద్ అధ్యక్షుడు దుద్యాల వేణు, సీఈఓ వెంకటేశ్వర్లు, సతీశ్, ప్రసన్న వీధివ్యాపారులు పాల్గొన్నారు

శిక్షణలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ తిరునగరుబార్గవ్

సామూహిక సీమంతం

మిర్యాలగూడ రూరల్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో స్థానిక వాసవీ భవన్‌లో గర్భిణులకు శుక్రవారం సామూహిక సీమాంతాలు నిర్వహించారు. కార్యక్రమంలోమున్సిపల్ చైర్మన్ తిరునగర్‌భార్గవ్,సీడీపీఓ మమత, కౌన్సిలర్ సత్యవేణిశ్రీనివాస్, సూపర్‌వైజర్లు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

నల్లగొండ సిటీ, సెప్టెంబరు 13 : కనగల్ మండలం బాబాసాయిగూడెం స్టేజీ వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అనుముల మండలం పులిమామిడి గ్రామానికి చెందిన గోగు లింగమ్మ(69) ధాన్యం పట్టించేందుకు గ్రామానికి చెందిన కన్నెబోయిన కొండల్‌కు చెందిన ట్రాక్టర్‌ను తీసుకొని ఎస్‌లింగోటం వద్ద ఉన్న మిల్లు వద్దకు వెళ్లింది. అనంతరం పని పూర్తి కావడంతో అదే ట్రాక్టర్‌లో తిరిగి వస్తుండగా బాబాసాయిగూడెం వద్ద వెనుక నుంచి లారీ అతివేగంగా వచ్చి ట్రాక్టర్‌ను ఢీకొట్టడంతో లింగమ్మకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందింది. కొండల్‌కు తీవ్ర గాయాలు కావడంతో ప్రైవేట్ హస్పటల్‌కు తరలించినట్లు తెలిపారు. అతడి పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు. కేస్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంటు పోయినవి
నేను ఆనగా వేముల సత్యవతి W/o.రామచంద్రయ్య, నివాసం:H.No.5-35, షాబునగర్, మిర్యాలగూడ పట్టణ నివాసిని. ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ నెం.2179/2014 మిర్యాలగూడెం పట్టణము ,బ్లాక్‌నెం.1(రామాటాకీస్) సమీప రెసిడెన్షియల్ ఏరియా, సర్వే నెం.7,విస్తీర్ణం 54.7 చ.గ.లు గల ఇంటి స్థల రిజిస్ట్రేషన్ లింక్ డాక్యుమెంట్ పోయినది.. దొరికిన వారు పైన తెలుపబడిన అడ్రస్‌కు తెలియచేయగలరు.
Cell :9160092605

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidney Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్: 9866007924, 9550336677, 040-27000580
NT- 332617

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఇతర 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ఇతర అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ

గణేశ్ మండపాల వద్ద కుంకుమ పూజలు

నల్లగొండ న్యూ తిరుమలనగర్‌లో వినాయకుడికి హారతి ఇస్తున్న మహిళలు

నల్లగొండ న్యూ తిరుమలనగర్‌లో సామూహిక కుంకుమార్చన

నల్లగొండ కనుకదుర్గా కాలనీలో కుంకుమార్చన చేస్తున్న మహిళలు

నల్లగొండ న్యూ వీటీ కాలనీలో..

రామగిరి, సెప్టెంబర్ 13: గణేశ్ నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆరో రోజు శుక్రవారం పలు మండపాల వద్ద మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. పలు ప్రాంతాల్లో అన్నదానం చేశారు. అలాగే గణేశ్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కర్నాటి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో పలు మండపాలను సందర్శించారు.

నల్లగొండ రాక్‌హిల్స్ కాలనీ పూజల్లో పాల్గొన్న భక్తులు


నల్లగొండ ఎన్‌జీ కాలనీలో పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ యామ కవితాదయాకర్